లోక్ అదాలత్‌తో.. రాజీమార్గం

హిమాయత్‌నగర్,డిసెంబర్ 3: రాజీమార్గంతో కేసులు సులువుగా పరిష్కారం అవుతాయని, ఈ నెల 14న నాంపల్లి కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదై కోర్టుల చుట్టూ ఏండ్ల తరబడి తిరిగినా పరిష్కారం కాని దీర్ఘకాలిక కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కారం చేసుకుంటే సమయం,నగదు ఆదా అవుతుందన్నారు. చిన్న,చిన్న కేసులు, సివిల్, ట్రాఫిక్,కుటుంబ సభ్యులతో గొడవలు, క్రిమినల్ వంటి కేసులు నమోదు కావడంతో కోర్టులలో పెండింగ్‌లో ఉన్న వాటిని రాజీ కుదుర్చుకుంటే ఇరువర్గాలకు సమన్యాయం,సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు.

డేటా ఎంట్రీ ప్రక్రియ ప్రారంభం

జూబ్లీహిల్స్,డిసెంబర్ 3 : యూసుఫ్‌గూడలో సమగ్ర కుటుంబ సర్వే పూర్తికావడంతో మంగళవారం నుంచి డేటా ఎంట్రీ ప్రక్రియ ప్రారంభించారు. అమీర్‌పేట్‌లోని మైత్రీ విహార్‌లో డేటా ఎంట్రీ చేపడుతున్నట్లు జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా తెలిపారు.

పేదల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్,డిసెంబర్3: నగరంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి ఎస్. ఛాయాదేవి డిమాండ్ చేశారు.మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేదలు నివాసం ఉంటున్న బస్తీలు, కాలనీలు, మూసీ పరీవాహక ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలి

బండ్లగూడ, డిసెంబర్ 3: పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో గొప్పవని రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్ అన్నారు. మంగళవారం ఉప్పర్‌పల్లిలోని ఆవాస ఆసుపత్రి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో మాస్క్, గ్లౌజ్, షూ తదితర వాటిని ధరించి తమ విధులను నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి తాము ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు.

దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకెళ్లాలి

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, డిసెంబర్ 3 :దివ్యాంగులు మనోధైర్యంతో ముందడుగు వేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జీహెచ్ంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల సాధికారత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. దివ్యాంగులకు వీల్ చైర్స్,చేతి కర్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దివ్యాంగులకు అన్ని విధాలా తోడుగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ కోటా, పెన్షన్ల విషయంలో సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ జకీయ సుల్తానా,డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్ కిషన్ రావు, కార్పొరేటర్లు దేదీప్య రావు,రాజ్ కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్,డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ జకియా సుల్తానా,కార్పొరేటర్లు దేదీప్య,రాజ్‌కుమార్ పటేల్

దివ్యాంగుల హక్కులపై కేబీఆర్ పార్కు వద్ద అవగాహన వాక్

బంజారాహిల్స్:అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం(ఐడీపీడీ) సందర్భంగా 'మా రీసెర్చి ఫౌండేషన్' ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కువద్ద అవగాహన వాక్ నిర్వహించారు. కేబీఆర్ పార్కు నుంచి జూబ్లీహిల్స్‌లోని మా ఈన్టీ ఆస్పత్రి దాకా కొనసాగిన వాక్‌లో భాగంగా దివ్యాంగుల హక్కులు, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేలా ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇంటర్ కాలేజీ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రదర్శనలో భాగంగా ఆడియాలజీ, స్వీచ్ పాథాలజీలో నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మా గ్రూప్ చైర్మన్ సునీత జి.కుమార్, డా.అపర్ణ పాల్గొన్నారు.

బధిరులకు బాసటగా ఆశ్రయ్-ఆకృతి

వెంగళరావునగర్: బధిరులకు బాసటగా ఆశ్రయ్-ఆకృతి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని స్పెషల్ చీఫ్ సెక్రటరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఐటీ అండ్ ఈసీ,ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ జయేష్ రంజన్ అన్నారు. మంగళవారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయినిగమాగమంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఆశ్రయ్-ఆకృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జయేష్ రంజన్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం వికలాంగుల ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడానకి రూపొందించిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఆఫ్ తెలంగాణ ప్లాట్‌ఫాంను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధీర్ సుంకర, స్టేట్ స్ట్రీట్ డెవలప్‌మెంట్ మేనేజర్ శరత్‌బాబు చిటిరాల,నీతూ చడ్డ,సూపర్ గ్యాస్ జనరల్ కౌన్సిల్ శ్రీమన్నారాయణ కడలి, డెల్ డిజిటల్ గ్లోబల్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ జంపుల తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలి

బంజారాహిల్స్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి పాల్గొని దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు.దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.5వేల పింఛన్ వెంటనే మంజూరు చేయాలని మన్నె గోవర్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ భవన్‌లో దివ్యాంగురాలికి కేక్ తినిపిస్తున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి

దేశంలో వ్యవసాయ విద్యకు ప్రాధాన్యం

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 3: దేశంలో వ్యవసాయ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు(డీఆర్) డా.రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి,కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి డా.రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని వ్యవసాయ విద్యాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ విద్య ఎంతో కీలకమన్నారు. మనదేశానికి ఆహారం అందించడంలో కీలకపాత్ర అని గుర్తుచేశారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు వారితల్లిదండ్రులు వ్యవసాయం చేయడం వల్ల వారికి అవగాహన ఉండడమే కాకుండా విద్యపై త్వరగానే పట్టువస్తుందని గుర్తు చేశారు. కళాశాలకు చెందిన పీజీ,పీహెచ్‌డీ విద్యార్థులు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసినందుకు అభినందించారు. కళాశాల అసోసియేట్ డీన్ డా.నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్ఎ డా.ప్రశాంత్, వివిధ శాఖల హెడ్స్, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టాల్స్‌ను తిలకిస్తున్న డీఆర్ డా.రఘురామిరెడ్డి తదితరులు

ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, డిసెంబర్ 3 : డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను దూషించి, దుర్భాషలాడిన ఘటనలో ఓ వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం....బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తుమ్మల ఉమామహేశ్వర్ రావు ఈ నెల 2న కేబీఆర్ పార్కు వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. అదే సమయంలో టోలిచౌకికి చెందిన సోహైల్ అలీ ఖాన్ (27) ఫ్రీ లెఫ్ట్‌ను బ్లాక్ చేశాడు. దీంతో ఉమామహేశ్వర్ రావు వారించగా, అతడిని దుర్భాషలాడుతూ దూషించాడు. దీంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉమామహేశ్వర్ రావు ఫిర్యాదు మేరకు సోహైల్ అలీ ఖాన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కువద్ద దివ్యాంగుల అవగాహన వాక్‌లో పాల్గొన్న వైద్యులు

శ్రీనగర్ కాలనీ సత్యసాయినిగమాగమంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 3: మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ సూచించారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలో మహిళా మండలి హాల్‌లో మహిళా సంఘాలకు కోటి రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.వారికి అవసరమైన రుణాలు ఇచ్చి ఆర్థికంగా ముందుకొచ్చే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. దీంతో పాటు శంషాబాద్ మున్సిపాలిటీ కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, కమిషనర్ సుమన్‌రావు, కౌన్సిలర్ సంజేయ్‌యాదవ్, శానిటేషన్ అధికారి లక్ష్మయ్య,పలువురు మహిళా సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు కోటి రూపాయల చెక్కును పంపిణీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి తదితరులు

డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు కృషి చేయాలి

భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ ర్యాలీని ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్సై రాజేందర్

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 3: విద్యార్థులు చిన్ననాటి నుంచే డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన పెంచుకొని వాటికి దూరంగా ఉండాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్సై రాజేందర్ సూచించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్(డ్రగ్స్ ఫ్రీ ఇండియా) కార్యక్రమంలో భాగంగా సెయింటాన్స్ ఆంథోనీ హైస్కూల్‌లో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.
డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. చెడు అలవాట్లకు బానిసలైతే జీవితాలు నాశనం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నేతలు మహేందర్, రాహుల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడికి సత్కారం

డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా నియమితులైన ప్రముఖ ఆర్థో డెంటాలజిస్ట్ డా.కే.సతీష్‌కుమార్‌రెడ్డిని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ డక్కన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జూబ్లీహిల్స్‌లోని జింఖానా క్లబ్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో డెక్కన్ బ్రాంచ్ అధ్యక్షుడు డా. నిరంజన్‌రెడ్డి, కార్యదర్శి డా.ఏ.శ్రీకాంత్‌తో పాటు పలువురు ప్రముఖ వైద్యులు డా.సతీష్‌రెడ్డిని సత్కరించారు.
– బంజారాహిల్స్,డిసెంబర్ 3

ఐపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడిగా బొమ్మగాని ప్రభాకర్

హిమాయత్‌నగర్,డిసెంబర్ 3: ఇటీవల హనుమకొండలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర ద్వితీయ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం నూతన కమిటీ వివరాలను ప్రకటించారు.రాష్ట్ర అధ్యక్షుడిగా బొమ్మగాని ప్రభాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఉదయ్ భాస్కర్,శ్రీనివాస్, ఎ.వి.కృష్ణారావు,శాశ్వత ఆహ్వానితులుగా పొట్ల మాధవరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె.వి.ఎల్, దుస్సా జనార్దన్,ఎం.ఆదిరెడ్డి,పి.పట్టాభి, పి. రాములు,గుర్రం రాజశేఖర్‌రెడ్డి, కె. నాగేశ్వర రావు,రహీం,రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు, డి.జయ శ్రీనివాస్, భాగం మాధవరావు,బొమ్మగాని శ్రీనివాస్,పరమేశ్ గౌడ్,గంజి గణేష్, ఎస్.కె.లతీఫ్, బత్తిని రాము,గట్టు నరసింహ,అనంతరెడ్డిలతో పాటు 75 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ న్యాయ వాదులకు రక్షణ చట్టం చేసి,వారి సంక్షేమానికి నిధులు కేటాయించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

బాలికతో అసభ్యప్రవర్తన

బంజారాహిల్స్, డిసెంబర్ 3 : ట్యూషన్‌కు పిలిపించుకొని ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..ఫిలింనగర్‌లోని జ్ఞాని జైల్‌సింగ్ బస్తీలో సెయింట్ మేరీస్ స్కూల్‌లో నవ్విరి వినయ్ కుమార్ టీచర్‌గా పనిచేస్తున్నాడు. అదే పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థినిని ట్యూషన్ పేరుతో తరగతి గదికి పిలిపించుకొని ఆమెను అసభ్యకరంగా తాకుతూ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా, వారి ఫిర్యాదు మేరకు వినయ్ కుమార్‌ను అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మధుబన్ కాలనీ చౌరస్తా నుంచి..

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 3: మధుబన్ కాలనీ చౌరస్తా నుంచి ఆర్టీసీ బస్సులు వన్‌వేలో నడుపాలని మధుబన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

మలుపు తిప్పిన శ్రీకాంతాచారి ఆత్మబలిదానం

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీష్

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 3 : తెలంగాణ మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారి ఆత్మబలిదానం కీలక మలుపుతిప్పిన్నట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీష్ పేర్కొన్నారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరంలోని ఎల్బీనగర్ చౌరస్తాలో వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మబలిదానం చేసుకున్న వీరుడు శ్రీకాంతాచారి అని వివరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు చనిపోతున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమ నాయకుడు కేసీఆర్ మరింత ఒత్తిడి తీసుకువచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రంతోనే ఇక్కడి ప్రాంతానికి న్యాయం జరుగుతుందని సకల జనుల సమ్మెకు దిగారని వివరించారు. దీంతో దిగి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ సాధించిన వీరుడిగా కేసీఆర్‌కు ప్రజలు అధికారం కట్టబెట్టడంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్‌సెల్ అధ్యక్షుడు కొన్నమొల్ల శ్రీనివాస్,డీసీసీబీ కో-ఆప్షన్ సభ్యుడు మోహన్‌రావు,దీపమల్లేష్,హన్మంతు, రాజేందర్, గుంటి చరణ్, భాస్కర్, రాజు, పరందాములు,అశోక్,రమేష్, జగ్గయ్య,శ్రీకాంత్‌యాదవ్, జంగారావు, లింగం శ్రీశైలం, మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.

శంషాబాద్ పట్టణంలో తెలంగాణ ఉద్యమ వీరుడు శ్రీకాంతాచారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పుట్టుకతో వచ్చే.. లోపాలను గుర్తించాలి

చిన్నారులకు వైద్య పరీక్షలు చేస్తున్న ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గా సునీల్ వాస, వైద్య సిబ్బంది

జూబ్లీహిల్స్,డిసెంబర్ 3 : రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం యూసుఫ్‌గూడ బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించేందుకు అమీర్‌పేట్ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది చిన్నారులకు స్క్రీనింగ్‌లు చేపట్టారు. ఆర్‌బీఎస్‌కే సీనియర్ మెడికల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ కో-కోఆర్డినేటర్ డాక్టర్ దుర్గ సునీల్ వైద్య శిబిరంలో పాల్గొని చిన్నారులకు కంటి, దంత, వినికిడి సమస్యలతో పాటు సీజనల్ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. వారిలో దీర్ఘకాలిక అనారోగ్య లక్షణాలను గుర్తించడంతో పాటు పిల్లల ఎత్తు, బరువు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే 'బీ' టీమ్ ఏఎన్ఎం వరలక్ష్మి, ఫార్మాసిస్ట్ నిర్మల, అంగన్‌వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

హ్యుందాయ్ షో రూం ప్రారంభోత్సవం

నార్సింగిలో గీతా హ్యుందాయ్ షో రూమ్‌ను మంగళవారం హ్యుందాయ్ మోటార్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ తదితరులతో కలిసి ప్రారంభించారు.
– సిటీబ్యూరో, డిసెంబర్ 3(నమస్తే తెలంగాణ);

ఆకట్టుకున్న ఫ్యాషన్ షో

జూబ్లీహిల్స్‌లోని ఆధ్వరియా సిల్క్ డిజైనర్ దీప్తి రెడ్డి తీర్చిదిద్దిన కామాక్షి కలెక్షన్స్‌లో మోడల్స్ చేసిన ఫ్యాషన్ షో కలర్‌ఫుల్‌గా సాగింది.
– సిటీబ్యూరో, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ);

పెండింగ్ డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన

రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వోకు వినతి

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 3: ఆశ వర్కర్లతో పనులు చేయించుకొని వారికి డబ్బులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని రంగారెడ్డి జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సునీత అన్నారు. ఆశ వర్కర్‌లకు లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తరువాతనే కొత్త సర్వే చేయించాలని కోరుతూ మంగళవారం రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్‌రావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సునీత మాట్లాడుతూ.. ప్రతి నెల ఆశలకు 1న వేతనాలు చెల్లించాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు, వసతి కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, రాజేంద్రనగర్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బచ్చలకూరస్వామి, సునంద, రాధిక, రమ్య, సుధ, మన్యం, యాదయ్య, రాజు, స్వామి తదితరులున్నారు.

ముమ్మరంగా డీ సిల్టింగ్ పనులు

జూబ్లీహిల్స్,డిసెంబర్ 3 : సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జూబ్లీహిల్స్ సెక్షన్ మేనేజర్ బి. వెంకటేష్ తెలిపారు. యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలోని జూబ్లీహిల్స్ సెక్షన్ వాటర్ వర్క్స్ కార్యాలయం పరిధిలో హెచ్ఎం ఎస్‌బీ సిబ్బంది చేపడుతున్న పూడికతీత పనులను మంగళవారం పరిశీలించారు. జలమండలి డివిజన్-6 జీఎం హరిశంకర్ ఆదేశాలతో 90 రోజుల డీ సిల్టింగ్ కార్యక్రమంలో భాగంగా ముమ్మరంగా పూడికతీత పనులు చేపడుతున్నట్లు తెలిపారు.